నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శనివారం 18 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 18, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

# బీఆర్ఎస్‌దే విజయం

మనం ప్రజలతో ఉన్నాం..

ప్రజలు మనతో ఉన్నరు..

30న ఆ బాటలోనే నడుస్తరు..

ఏ డౌట్ అవసరం లేదు



జమ్మికుంటలో నిర్వహించిన హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు అశేషంగా తరలివచ్చిన జనం






ప్రజా ఆశీర్వద సభలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

## గంగుల పెద్ద పొజిషన్‌లో ఉంటడు

16లో

ఎస్సారార్ కళాశాల మైదానానికి ఒక ప్రత్యేకత ఉన్నది. తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2001లో నిర్వహించిన మొట్ట మొదటి సింహగర్జన బహిరంగ సభ ఇదే వేదికగా జరిగింది. ఆరోజు లక్షలాది జనం తరలివచ్చిన్రు. ఆ సమావేశం తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే ఒక అపూర్వమైన ఘట్టం. అలాగే, అనేక మంచి కార్యక్రమాలు దళితబంధు, రైతుబంధు, రైతుబీమా కరీంనగర్ వేదికగానే మనం ప్రకటించుకున్నం. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ప్రజలకు వ్యక్తిగతంగా ఉద్యమ నాయకుడినైన నాకు అనేక విజయాలు అందించిన ఈ కరీంనగర్ మట్టికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్న. కరీంనగర్‌లో నిరంతరం అందుబాటులో ఉంటూ పట్టుబట్టి అభివృద్ధి పనులు చేస్తున్న గంగుల కమలాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి. మంచి మెజార్టీ ఇచ్చి ఆశీర్వదిస్తే కమలాకర్ మళ్లీ పెద్ద పొజిషన్‌లో ఉంటడు. అందుకే అన్నీ ఆలోచించండి. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. ఒక్క మెడికల్ కళాశాల, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా మనం వేయద్దు.

**- కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

## కొండగట్టు అభివృద్ధి బాధ్యత నాదే.. సుంకె రవిశంకర్‌ను గెలిపించండి

3లో

చొప్పదండి నియోజకవర్గంలో మహిమాన్వితమైన కొండగట్టు అంజన్న క్షేత్రం ఉన్నది. నేను ఈ మధ్యనే వచ్చి దర్శించుకున్న. రూ.వెయ్యి కోట్లు ఖర్చయినా ఈ క్షేత్రాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందాం. ఆ బాధ్యత నేనే తీసుకుంట. నియోజకవర్గంలో చెరువులను బాగు చేసుకున్నం. చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నం. వరద కాలువకు తూములు పెట్టుకొని వేలాది చెరువులను నింపుకున్నం. ఇప్పుడు లక్షా 25వేల ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విజ్ఞప్తి మేరకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి 100 పడకల దవాఖాన మంజూరు చేసినం. అధికారంలోకి రాగానే గోపాల్‌రావుపేట, గర్శకుర్తి ప్రాంతాలను మండలాలుగా ప్రకటిస్తం. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పుట్టి, ఎదిగిన బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించండి.

**- చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్**

## కౌశిక్ రెడ్డి.. నా కొడుకులాంటోడు

14లో

పాడి కౌశిక్‌రెడ్డి నా కొడుకులాంటోడు.. ఈటల రాజేందర్ పార్టీలోకి రాకముందే వీళ్ల నాన్న పాడి సాయినాథ్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా మోసిండు.. హుజూరాబాద్‌లో కౌశిక్‌రెడ్డిని గెలిపించండి.. మీకు అండగా ఉంటా.. అన్నీ చేసిన నన్ను కాదని.. ఇంకెవన్నో ఎత్తుకుంటే మంచిదా? ఒకసారి ఆలోచించండి.. మంచి ఏదో.. చెడు ఏదో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఏ పార్టీకి ఓటు వెయ్యాలో, ఏ పార్టీ ప్రజలకు మేలు చేసిందో గ్రామాల్లో చర్చ పెట్టాలి. ఇక్కడి నుంచి గెలిచిన ఈటల రాజేందర్ ఏమీ చేయలేదు. పాలిచ్చే బర్రెను అమ్ముకుని, ఎగిరి తన్నే దున్నపోతును కొనుక్కున్నట్లు గతంలో నన్ను బాధపెట్టారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి రావద్దు. యువకుడు, సమర్థుడైన కౌశిక్‌రెడ్డిని గెలిపించండి.

**- హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

- మసీదులు తవ్వడమే రాజకీయమా..?
- ఒక్క మెడికల్ కళాశాల, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటూ వేయద్దు
- స్వార్థపరులు మత చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నరు.. జాగ్రత్త
- తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్సే
- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే
- ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్
- కండ్ల ముందు అభివృద్ధిని చూడండి.. మన అభ్యర్థులను గెలిపించండి
- అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్
- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

మధ్యపేజీలో..

'ఇప్పటికి సగం తెలంగాణలో నా పర్యటన పూర్తయింది. ఎక్కడికెళ్లినా అద్భుత స్పందన కనిపిస్తున్నది. ఎవరు ఏమన్నా.. ఎంత మొత్తుకున్నా.. కచ్చితంగా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. అందులో మనకు ఏ డౌట్ అవసరం లేదు. మనం ప్రజలతో ఉన్నం.. ప్రజలు మనతో ఉన్నరు. 30 తారీఖున వాస్తవమేంటో చూపెడుతరు' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, తన ప్రసంగంతో ప్రజలను చైతన్యం చేశారు. బీఆర్ఎస్ గెలుపు పక్కా అని స్పష్టం చేసిన అధినేత, యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూనే బీజేపీని తూర్పారబట్టారు. ఉమ్మడి జిల్లాకు ఒక్క మెడికల్ కళాశాల, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎన్నికల వేళ ఆగమైతే కష్టాలు కొనితెచ్చుకున్నట్టే అవుతుందని, ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**- కరీంనగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**